# ఉదత్తా శక్తి

★ శార్వరి ★

మా బాస్ నవ్వుతుండగా చూసిన వాళ్ళకు వెయ్యినూట పదహార్లు బహుమానం యిస్తానని నేను ఆఫీసులో చేరిన ఏడాదిలో డిక్లేర్ చేశాను. నేను చేరి యిప్పటికి అయిదేళ్ళయింది. ఎవరూ దాన్ని గెలుచుకోకపోగా, దాన్నొక పెద్ద జోక్‌గా ప్రచారం చేశారు. "మా ఆఫీసులో దాదాపు నూరువరకు గుమాస్తాలున్నారు. ఆడ, మగ కలిపి. చిల్లర దేవుళ్ళున్నారు. అల్లరివాళ్ళున్నారు. సోమరులూ వున్నారు కొంతరు ఎలా సంపాదించారో వాళ్ళకే తెలియదుగానీ మా బాస్‌దగ్గర బోలెడు ప్రాపకం సంపాదించారు బాస్‌ను బుట్టలో వేసుకుని ప్రాపకాన్ని కాష్ చేసుకుని మేడలు కట్టారు. బ్యాంక్ నిల్వలు పెంచారు. అలాంటివాళ్ళు అన్ని ఆఫీసుల్లోనూ వుంటారనీ, వాళ్ళనే కాకారాయుళ్ళని అంటారని తర్వాత తెలిసి ఆశ్చర్యపడిపోయాను.

మా ఫ్యాక్టరీ వర్కర్లు మాత్రం మహా మంచివాళ్ళు గొర్రెలకన్నా సాధు తగా వారి జీతాలు పెరక్కపోయినా, బెంగపడరు. కంపెనీకి లాభాలు లేవు, బోనసులు ఇవ్వలేము అన్నా నోరు మెదపరు. ఇంక్రిమెంట్లు ఇవ్వకపోయినా కిమ్మనరు.



'రంభ—ఊర్వశి—మేనక' లో నరసింహరాజు, జయమాలిని

మరీ స్తెకోలపుస్తెయ్యల్లా ప్రవర్తిస్తారు. వారి మంచితనాన్ని బ్లాక్‌మనీగా మార్చుకోవడం అధికారులకు ఉగ్గుపాలతో నేర్పిన విద్య.

మా బాస్‌ను కాకాపట్టి, అంటకాగి తిరిగేవాళ్ళను కదిపాను. బాస్ ఎన్నడైనా నవ్వగా చూశారా అని, వాళ్ళు బిక్కమొహం వేశారు. అసలు ఆయనగారు మా పాలిటి యముడు అందరూ యముడుగారనే ముద్దుగా పిలుస్తారు. ఆయనగారు పెళ్ళాంతోనైనా నవ్వుతూ మాట్లాడతాడా అని అనుమానం వచ్చింది. అవిడగారు ఇతగాడితో ఇంతకాలం కాపురం చేసిందంటే 'మహాపతివ్రత' అయివుండాలి. ఆయనగారింట్లో పనివాళ్ళను డ్రైవర్లను కాస్త మచ్చిక చేసుకుని ఆయన నవ్వుపై సి.ఐ.డి. పనికి నియమించాం. ఏడాది గడచినా అలాంటి శుభవార్త మా కందించలేకపోయారు. దాంతో ఏకగ్రీవంగా తీర్మానించుకున్నాం ఈయనగారి మొహం ఎప్పుడూ పేలాలు వేయించే పెనంలాగా పెళపెళలాడుతుందనీ అది ఈ జన్మలో మారదని".

ఆయనగారి ముఖారవిందం దర్శించడం నాకు తప్పనిసరి. స్టెనోగా చేరి, పి. ఎ. స్థాయికి ఎదిగిపోయాను నేను. రెండువేలు అప్పుకావాలని పెట్టుకున్న దరఖాస్తుపై ఆయన 'నో' అని రాసేశాడు. నాకు వళ్ళుమండింది. నమిలిమింగేద్దామన్నంత కోపం వచ్చింది. ఆడమైన వాళ్ళకూ అప్పులు, శాంక్షన్ చేస్తాడు. నేను ఏది అడిగినా 'నో' అంటాడు. ఆ రోజున అడిగేద్దామని, కాదంటే కడిగేద్దామని అయనగారి గదిలోకి వెళ్ళాను.

"ఏం గోపాల్ ఇలావచ్చావు" అన్నాడు మొహం సహజంగానే పెటపెటలాడుతోంది.

"అదేసార్. నా లోన్ విషయం తమకు మనవిచేద్దామని" వెనుకది ఎనయంగానే అన్నాను. ఆయన భగ్గుమని లేచాడు.

"అప్పు. అప్పు. అప్పు. ప్రతివాడికీ తెల్లవారి లేచింది మొదలు అప్పు కావాలి. ఎక్కడెక్కించివస్తాయి. దేశం చూడు ఎంతగడ్డు స్థితిలో వుందో. పొదుపు చెయ్యాలయ్యా! పొదుపు ఆఫీసుపరిస్థితి జీతాలు ఇవ్వడానికే కష్టంగా వుంది. మీకు తెలుసుగా వలుగేళ్ళుగా బోనసులు కూడా ఇవ్వలేకపోతున్నాం".

"తెలుసు ఎందుకు తెలియదూ, యూనియన్ లీడర్లను లంచంతో నోళ్ళు కట్టి

---

ఆ ఇంటినుంచి తప్పుకోటానికి వీలుండేది కాదు అని గ్రహించి నిట్టూర్చింది శ్రీవల్లి

శ్రీవల్లి అలా డబ్బుతో వచ్చేస్తూ దొంగకి తోడ్పడ్డానా — అని ప్రశ్నించుకుంది, రక్తబంధువులు అవమానపాలు కావటం ఇష్టం లేక ఇలా పాపంలో భాగం పంచుకున్నాను. అని జవాబు చెప్పుకుంది. అందరి పాపాలు భరించగలవాడు దేవుడు ఒక్కడే! ఈ సొమ్ము ఆయనకే చెందుతుందని తిరుమలదారి పట్టింది శ్రీవల్లి;

మరో నెలరోజుల తర్వాత, సుభద్రమ్మ ఆఫీసరు మొగుడితో వచ్చి "శ్రీవల్లిని నా యింటికోడలుగా చేసుకుంటాము...మా పరువు ప్రతిష్టలు కాపాడిన మా ఇంటి మహాలక్ష్మిని అంటూ శ్రీవల్లిని అక్కున చేర్చుకుంది.

వేసి, బోనస్‌లు ఎగ్గొట్టావు .... దొంగ లెక్కలు రాసి, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నావు. నాకెందుకు తెలియదూ! ఇది వరకటి కన్న ఉత్పత్తి పెరిగింది. ధరలు పెరిగాయి. అన్నీ తెలుసు" అను కున్నానేగానీ పైకి అనలేకపోయాను.

"చాలా అవసరం సార్ కష్టాల్లో వున్నాను పిల్లలు కలవాణ్ని .... మీరే కాదంటే" — ఏదో అవసరార్థం వసి గాను. నాకసలు పిల్లలు లేరు నిజానికి.

"ఇదొక సాకు. ఎవడు కనమన్నాడు పిల్లల్ని. నాతో చెప్పి కన్నావా? అసలు పెళ్ళెందుకు చేసుకున్నావ్. బ్రహ్మ చారిగా వుంటే ఈ కష్టాలు రాకపోను గదా" అన్నాడు.

"గొప్పజ్ఞానివిరా బాబూ" అనుకు న్నాను.

"సారీ మిష్టర్ గోపాల్ ఒక్కపైసా కూడా అప్పులిచ్చే పరిస్థితిలో ఆఫీసు లేదయ్యా. ఇదే చివరి వార్నింగ్ మళ్ళీ అప్పారావులాగా నా దగ్గరకు వచ్చా వంటే డిస్మిస్ చేస్తాను" బెదిరించాడు. మాట్లాడితే డిస్మిస్ అంటాడు వెర్రి పీనుగ.

ఒళ్లు మండిపోయింది. అయినా నిగ్ర హించుకుని ఆ బోనులోంచి బయట పడాను. తగినశాస్తి చెయ్యాలనిపిం చింది. ఆఫీసు గుట్టుమట్టులన్నీ నాకు తెలుసు. ఎన్ని దొంగలెక్కలు రాయిం చింది, దొంగలెడ్జర్లు ఎక్కడ దాచిందీ తెలుసు. బ్లాక్‌లో ఎంత సంపాదిస్తున్నదీ తెలుసు. ప్రభుత్వానికి ఎంతసొమ్ము ఎగ గొట్టిందీ తెలుసు. ఏమనుకున్నాడో, పీడ పిలక నా చేతిలో వుంది .... అప్పు ఇమ్మంటే ఏడుస్తాడా! ఆఫ్టరాల్ అప్పు! దానంకాదే!

గట్టిగా అడిగితే బోడి ఉపన్యాసం ప్రారంభిస్తాడు. దేశంలో ఇన్ని లక్షల మంది నిరుద్యోగులున్నారు .... పాత వాణ్ని ఒక్కణ్ని తొలగిస్తే కొత్తవా ళ్ళకు నలుగురికి ఉద్యోగాలు దొరుకు తాయి అంటాడు. వీడి 'ఎకనమిక్స్' పరి జ్ఞానం అలా ఏడిసింది ఏంచేస్తాం.

మిత్రుడు హరిబాబు నన్ను ఓదార్చ డానికి నావెంట కాంటీన్‌వరకు వచ్చాడు. డబుల్ కాఫీ, అయిదు సిగరెట్లు నావి ఖర్చుపెట్టి 'సారీ బ్రదర్' అని సాను భూతి పలికాడు. వీడొక కాకా మాస్టర్. నాప్లాన్ చెప్పాను. 'బెడిస్తే ఉద్యోగం పోవడం గ్యారంటీ' అన్నాడు. అందుకు సిద్ధపడాను. బయటకు నడిచి ఓ షాపు లోంచి ఫోన్‌చేశాను బాస్‌కి.

"హలో" వెధవగొంతు ఫోన్‌లో కూడా వెళవెళ లాడుతోంది.

"అయ్యా ఒక రహస్యం. నేడో, రేపో మీ ఆఫీసుపైన, మీ ఇంటిపైన ఇన్‌కంటాక్సువారు దాడి జరుపబోతు న్నారు, జాగ్రత్త అన్నాను.

"హల్లో, ఇంతకీ మీరెవరూ? అడి గాడు కంగారుగా

"అయ్యా, నేను ఎవరో అయితే మీ కెందుకు ఫోన్‌చేస్తాను, మీమంచి కోరే వాణ్ని ఒకప్పుడు మీసహాయం పొందిన వాణ్ని. ఐ. టి. ఆఫీసులో పని చేసు న్నాను. తర్వాత మీ యిష్టం అని ఫోన్ పెట్టేశాను.

నా గొంతు ఎక్కడ గుర్తుపడతాడో నని చెమట్లు పోస్తున్నాయి, కాళ్లువణుకు తున్నాయి.

తర్వాత కంగారు తగ్గించుకుని బెరుకు, బెరుగ్గానే వెళ్ళి నాసీట్లో కూర్చు న్నాను. ఏపనీ చేయబుద్ధి కావడంలేదు. కాసేపు ఆగి, అయ్యగారి సుందర వద నారవిందం చూదామని బుద్ధిపుట్టి. అనివ సరంగా ఓఫైలు చేతపట్టుకుని బాస్ గదిలోకి ప్రవేశించాను. మొహం చిట చిటలాడుతున్నది. మాడిపోయి వుంది. పదేళ్ళ ముసలితనం పదినిమిషాల్లో వచ్చే సింది. పాపం, చాలా కంగారు పడు తున్నాడు.

"ఏమిటిసార్, అదోలా వున్నారు. ఏం ఒంట్లో బాగాలేదా?" అని పరామర్శిం చాను.



"ఓ, నువ్వా, ఏం మళ్ళీ వచ్చావ్. నేను పిలిస్తేగానీ, నా గదిలోకి రాకు, గెటవుట్" అని అరిచినంత పనిచేశాడు.

"సారీ, సర్ .... నాకు సాయంత్రం సెలవు కావాలి"

"ఏవయ్యా గోపాలం! నీకు సెలవులు, అప్పులు తప్ప వేరే వ్యాపకం వుండదా? ఏవయ్యా, సరదాగా ఉద్యోగాలకు వస్తారా? ఆఫీసు, పని, బాధ్యత తెలియవా?"

"తెలుసండీ! కానీ మా బావగారు వస్తున్నారు ఆయన్ని కలుసుకోడానికి స్టేషన్‌కి వెళ్ళాలి"

"బావగారు, బామ్మగారు .... ఎవరో ఒక అమ్మగారు. నీ చుట్టాలు ఆఫీసు టైంలో రావాలా? నాన్సెన్స్.... ఈసారి బావలనీ, వదినలనీ అడిగావంటే డిస్మిస్ చేస్తాను. జాగ్రత్త" అన్నాడు.

"నరేనండి....మా బావగారు రాకరాక వస్తున్నాడు ఢిల్లీలో పెద్ద ఉద్యోగం. ఈ వూళ్ళో ఏవో ఇన్‌కంటాక్సువారి దాడులు జరగనున్నాయట. ఆ సందర్భంగా వస్తున్నాడు. మరి అయిన వాడిని ఇక్కడ వుండే మర్యాదగా రిసీవ్ చేసుకోకపోతే ఏం బావుంటుంది చెప్పండి".

ఆయనగారి భృకుటి ముడిపడ్డది. ఓ క్షణం గాలిలోకి, మరోక్షణం నావైపు తీక్షణంగా చూచాడు.

"ఇన్‌కంటాక్సు దాడులా!" అన్నాడు

"అవునటండీ మా బావగారు సి.బి.ఐ లో ఆఫీసరు. ఇన్‌కంటాక్సు అధికారులకు సి.బి.ఐ. వారు సాయంచేస్తుంటారుటకదండీ! పన్నులు ఎగవేసే కేసులు, బ్లాక్‌మనీ కేసులు పట్టుకోవడంలో.

ఆయనగారి ముఖంలో రంగులు మారాయి. కొంతు కాస్త ప్రసన్నంగా మార్చి ....

'మిస్టర్ గోపాల్ ఏమిటో ఈరోజు నాకు ఒంట్లో బాగుండలేదయ్యా, మనస్సు చిరాగ్గా వుంది. ఇందాక నిన్ను అనవసరంగా కసురుకున్నాను. మరేం అనుకోకు."

"ఫరవాలేదు సార్, మీరు పెద్దలు. అనదగినవారు. అన్నా ఫరవాలేదు."

కాస్త నవ్వి ....

నాకు కోపం కాస్త ఎక్కువని తెలుసుగా అన్నాడు. హమ్మయ్య ఎంతకాలానికి వచ్చాడుగురుడు. కోపంకాస్తఎక్కువట. నిలువెల్లాఉన్నదేకోపం,తామసం.

"థాంక్స్ సర్ వస్తా" అని వెనుదిరిగాను.

"మిస్టర్ గోపాల్ వన్ మినిట్"అని ఆపాడు వెనుతిరిగి వెళ్ళాను "బావగారు స్వయంగావస్తే మర్యాదచేయవలసిందే. తప్పదు" అన్నాడు.

"బావంటే మా అక్కమొగుడుకాదులెండి నా మేనమామకొడుకు. వాడు నేను చిన్నప్పటినుండి కలిసిపెరిగాం. 'త్వమేవాహం'గా వున్నాం నేను స్టేషన్‌కు రానంతమాత్రాన ఆగ్రహించడు ఒకవేళ కోపగిస్తే డొక్కచీరెయ్యనూ వెధవను".

"ఎంతమాట బావే అయినా పెద్ద ఉద్యోగిగదా, ఉద్యోగాన్ని పట్టిఅయినా గౌరవించాలిగదా? అన్నట్లు లోన్‌కు అప్లై చేశానన్నావ్. నిజంగా అవసరమా ఆఫీసు పరిస్థితి బాగాలేదనుకో అయినా స్పెషల్ కేసుగా శాంక్షన్ చేస్తున్నాను. ఇంకెప్పుడూ ఇలా ప్రెషర్ ఇవ్వకేం" అన్నాడు "థాంక్స్‌సర్"

పోనీ ఆ లోన్ డబ్బు చేతికిరావడానికి ఆలస్యం అవుతుందేమో! అందాకా ఈ అయిదువందలువుంచుకో మీ బావగారు వస్తున్నారాయె ఖర్చులకు అవసరం వుండొచ్చు. మళ్ళీఎక్కడ ఇబ్బంది పడగలవ్ పాపం!" అన్నాడు.

"ఎందుకుసార్ మీకుశ్రమ". "ఫరవాలేదులే జేబులోవుంచు ఇవ్వగలిగినప్పుడే ఇద్దువు. ఇది నా పర్సనల్ అ అన్నట్లు, ఈ నెలలో నీకు ఇంక్రిమెంటురావాలనుకుంటాను."

"అవునండీ"

"నీవు పనిబాగా చేస్తావయ్యా! కాకపోతేకాస్త కుర్రతనం యువకరక్తం గదా! అనవసరంగా సెలవు పెడుతుంటావు, అదేబాధ నీతో


రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో

వెంకట్రామా అండ్‌కో వారి నూతన ప్రచురణలు

*Proceedings of the Director of Education, Hydrabad.*

R. C. No. 230/CA 8/75 of 30–9-75

భారత ప్రధాని ఇందిరాగాంధి జీవిత చరిత్ర 20 అంశముల ఆర్థిక ప్రణాళికతో 26 × 30 సైజులో మూడురంగులలో ముద్రింపబడిన

12 ఛార్టుల సెట్టు రు. 72—00

పబ్లిషర్స్:

వెంకట్రామా అండ్ కో.,

హైదరాబాద్

రెండు నీకు ఇంక్రిమెంట్లు ఇద్దామను కున్నాను ఏమంటావ్?" అన్నాడు.

"మూడిచ్చినా ఫరవాలేదండీ"

"వండ్రఫుల్ జోక్" అని పెళపెళ నవ్వాడు.

"వస్తా సార్. మీ సాయం మరచి పోలేను" అని బయలుదేరాను.

"మిస్టర్ గోపాల్....అలా కూర్చో ఒక్క నిముషం నాకో చిన్న సాయం చేయాలోయ్" అన్నాడు.

"చెప్పండిసార్, అంతకంటేనా! మీ కోసం ఏమైనా చేయగలను".

"నాకు తెలుసు నీ మంచితనం. నాకూ సమాచారం అందిందిగోపాల్ ఇన్‌కంటాక్స్‌వారు దాడి జరప బోతు న్నారని".

"జరిగితే జరగనీయండి మనకేం భయం".

"మీ బావగారు పస్తోంది అదేపని మీద అన్నావుగు ర్తుందా! ఈ దాడి మన ఆఫీసుపైనా మా ఇంటిపైన జరగ వచ్చునని తెలిసింది"

"సార్, నేను ఈ ఆఫీసులోపనిచేసి నంతకాలం, మీరునిశ్చింతగా వుండ వచ్చు. మా బావతోచెప్పి, మీ పైకి రాకుండాచేస్తాను. సరేనా?"

"గుడ్‌మైబాయ్ రై లువచ్చేటైం అవుతుందేమో! వెళ్ళిరా! విష్‌యుబెస్టాఫ్ లక్"

మీ బావగారు తిరిగివెళ్ళేలోగా ఒక సారి మనఇంటికి తీసుకురాకూడదూ".

"సారీసర్, వాడువిప్పులాంటిమనిషి"

"ఓ కె. ఓవ్ ఆల్‌రైట్"

"సార్. మా బావగారు వెళ్ళేవరకు అటే రెండు రోజులు సెలవు యివ్వ డానికి ఏమైనా అభ్యంతరమా?"

"నాటెటూల్ రెండుకాకపోతే మూడు రోజులు తీసుకోగోపాల్, నీకు కాదం టావా?"

సార్. చిన్నవాడిని ఒక్కమాటచెబు తాను మీరు ఆగ్రహించకూడదు"

"చెప్పవయ్యా, నువ్వు నా వాడివి"

"మరేం లేదుసర్. ప్రభుత్వం మన దేశ ఆర్థిక ప్రగతికోసం అనేకమంచి పనులు చేస్తున్నది. అందులో అక్రమ సంపాదనను అరికట్టడం ఒకటి. బ్లాక్ మనీ పట్టుకోవడం మరొకటి. మన ఫ్యాక్టరీపై ప్రభుత్వం ఎప్పుడో కన్ను వేసివుంచి, మనం ఎన్నితప్పుడులెక్కలు రాసినా వారికి తెలుసు యదార్థం ఇంత కాలం తెలిసీ తెలియనట్లువున్నారుగనుక మన ఆటలుసాగాయి. తమరుకూడా, సక్రమ లాభాలు అక్రమ సంపదడిక్లేర్ చేస్తే ఏ ప్రమాదమూవుండదుగదండీ"

"గోపాల్ నువ్వునాకు నీతులు చెబు తున్నావా" అరిచినంతప చేశాడు.

"నీతులు కాదుబాస్. నీతిగా వుందా మంటున్నాను. మీ దగ్గర ఎన్నిలక్షలు వుందో అందరికీతెలుసు. మనకంపెనీ మీద ఎంత లాభంవచ్చేదీ తెలుసు. కనుక మీరు ఎలా దాచినా దాగని సత్యం యిది ప్రభుత్వం కఠినంగా చర్యతీసు కోకముందే మీ సంపదలను, డబ్బు నిల్వలను డిక్లేర్ చేయండి తర్వాతచాలా ఇబ్బందులు పడవలసి వస్తుంది. జైల్లో వేసినావే సారు. ఇంతదర్జాగాహుందాగా బ్రతికి, రేపు జైలులో ఎలా వుంటారు సార్"

"తప్పదంటావా గోపాల్. బేలగా అడిగాడు"

"జీవితమంతా గడితిని సంపాదించా నయ్యా" చూస్తూ, చూస్తూ ఎలావదులు కోను"

"మీరుగడ్డితిన్నా, ప్రజల రక్తం చెమటకార్చి సంపాదించి పెట్టిందే గదండీ. నవసమాజంలో అందరూసుఖ పడాలి. అందుకు మీ లాంటివారు కొన్ని త్యాగాలు చేయకతప్పదు. స్వసుఖాన్ని స్వలాభాన్ని, స్వార్థాన్ని త్యాగంచేయక తప్పదు"

"సరేనయ్యా చిన్నవాడివైనా నిజం చెప్పావ్. మీ బావగారితోచెప్పి, ఈ దాడి జరగకుండా చూడు. నాలుగురోజుల్లో సరైన లెక్కలు తయారుచేసి, మన లాభాలు, ఆదాయం, నిల్వలు డిక్లేర్ చేద్దాం"

"థాంక్యూ సార్. వస్తా" అనిబయట పడ్డాను. ●

